ప్రజావీక్షణం దినపత్రిక
GENERAL NEWS
25 శనివారం, ఏప్రిల్ 2026
www.prajaveekshanam.in


# అప్పలరాజుగూడెంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

## - ముఖ్య అతిథిగా గన్నిన సురేంద్రనాథ్ చౌదరి






అప్పలరాజుగూడెం:ఏప్రిల్ 24 (ప్రజా వీక్షణం)

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం అప్పలరాజుగూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై, గ్రామ అభివృద్ధిపై తన గళాన్ని వినిపించారు. సురేంద్రనాథ్ చౌదరిసభను ఉద్దేశించి సురేంద్రనాథ్ చౌదరి మాట్లాడుతూ, మహాత్మా గాంధీ కన్న కలలైన 'గ్రామ స్వరాజ్యం' పంచాయతీ రాజ్ వ్యవస్థ ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు. గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ, పంచాయతీ యంత్రాంగం ప్రజలకు జవాబుదారీగా ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. పంచాయతీల ప్రాముఖ్యతను వివరిస్తూ, గ్రామాభివృద్ధికి యువత మరియు ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని ఆయన పిలుపునిచ్చారు. పంచాయతీ సెక్రెటరీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో సచివాలయ సిబ్బందితో కలిసి సురేంద్రనాథ్ చౌదరి గ్రామ సమస్యలపై చర్చించారు. పెద్ద సంఖ్యలో హాజరైన గ్రామ ప్రజలతో సురేంద్ర గారు నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పంచాయతీ రాజ్ చట్టం, గ్రామ సభల ప్రాధాన్యత గురించి సిబ్బందికి, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది, తెలుగుయువత కార్యకర్తలు మరియు అప్పలరాజుగూడెం గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సురేంద్రనాథ్ చౌదరి చొరవతో గ్రామ సభ ఎంతో ఉత్సాహంగా సాగింది.

# నేడు జంగారెడ్డిగూడెంలో భారీ రైతు సదస్సు

## - ముఖ్య అతిథిగా విచ్చేయనున్న అఖిల భారత రైతు సంఘం జాతీయ అధ్యక్షులు అశోక్ ధావలే





జంగారెడ్డిగూడెం:ఏప్రిల్ 24 (ప్రజా వీక్షణం)

ప్రాంతీయ రైతాంగ సమస్యల పరిష్కారం మరియు వ్యవసాయ సంక్షోభంపై చర్చించేందుకు జంగారెడ్డిగూడెంలో శనివారం (ఏప్రిల్ 25న) భారీ రైతు సదస్సు నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా, ఉద్దరాజు రామం మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక సూర్య కిరణ్ ఫంక్షన్ హాలులో ఈ కార్యక్రమం జరగనుంది. శుక్రవారం సదస్సు ఏర్పాట్లను పరిశీలించి, గోడ పత్రికలను విడుదల చేసిన అనంతరం రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ మీడియాతో మాట్లాడారు. అఖిల భారత రైతు సంఘం జాతీయ అధ్యక్షులు అశోక్ ధావలే. అలాగే జూన్ 3, 4, 5 తేదీలలో ఏలూరులో జరగనున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం 23వ రాష్ట్ర మహాసభల జయప్రదానికి ఈ సదస్సులను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. "ప్రస్తుత తరుణంలో రైతాంగం ఎదుర్కొంటున్న సవాళ్లపై అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు ఎంతో కీలకం. అన్ని పంటల రైతులు, భూ నిర్వాసితులు, రైతు సంఘాల నేతలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అంటూ " కె. శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు మాండ్రు సూర్యచంద్రం, సీఐటీయూ జిల్లా నాయకులు పి. సూర్యారావు తదితరులు పాల్గొని ఏర్పాట్లను పర్యవేక్షించారు. రైతు సోదరులందరూ ఈ సదస్సుకు హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు.

# ఆస్పత్రిలో మృతదేహంపై ఆభరాణలు చోరీ

జగిత్యాల,ఏప్రిల్24 (ప్రజా వీక్షణం)

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ క్రిటికల్ కేర్ విభాగంలో దారుణం చోటుచేసుకుంది. గురువారం తెల్లవారు జామున అనారోగ్యంతో ఏల్పుల బాలవ్వ(80) అనే వృద్ధురాలు మృతిచెందగా ఆమె చెవులకు ఉన్న ఆభరణాలు మాయమయ్యాయి. కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామానికి చెందిన ఏల్పుల బాలవ్వ అనారోగ్యానికి గురి కావడంతో కుటుంబ సభ్యులు జగిత్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం అర్ధరాత్రి చేర్పించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ బాలవ్వ గురువారం తెల్లవారుజామున మృతిచెందింది. ఆ సమయంలో విధుల్లో ఉన్న సెక్యూరిటీ గార్డు మృతదేహాన్ని తరలించేందుకు ఏర్పాట్లు చేసుకో వాలని బంధవులకు సూచించాడు. దీంతో బంధువులు బాలవ్వ మృతికి సంబంధించిన సర్టిఫికెట్లను ఆసుపత్రి సిబ్బంది నుంచి తీసు కొని మృతదేహాన్ని అంబులెన్స్‌లో వారి స్వ గ్రామానికి తరలించారు. ఇంటికి వెళ్లిన తర్వాత చూడగా బాలవ్వ చెవులకు ఉన్న కమ్మలు కనిపించక పోవడంతో వెంటనే ఆమె అల్లుడు జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి సెక్యూరిటీ గార్డును నిలదీశాడు. అతను తనకు సంబంధం లేదని చెప్పాడు. దీంతో బాలవ్వ అల్లుడు శంకర్ జగిత్యాల పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

# కొయ్యలగూడెంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

కొయ్యలగూడెం:ఏప్రిల్ 23 (ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కొయ్యలగూడెం పట్టణంలోని సత్యసాయి బాబా గుడి సమీపంలో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేశారు. ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ మరియు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి బోరగం శ్రీనివాసులు ప్రత్యేక కృషితో మంజూరైన ఈ చెక్కును లబ్ధిదారునికి అందజేశారు. పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న బొందల నాగమణికి రూ. 62,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పార్టీ నాయకులు అందజేశారు. కష్టకాలంలో పేద ప్రజలకు అండగా నిలుస్తున్న ఎంపీ పుట్ట మహేష్ కుమార్, ఇన్చార్జి బోరగం శ్రీనివాస్ కి ఈ సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆరేటి వీరపండు (పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు),చిటికిన బాలగంగాధర తిలక్ (మండల ప్రధాన కార్యదర్శి),చింతల వెంకటరమణ (జడ్పీ మాజీ వైస్ చైర్మన్, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు),గుడిమెట్ల శేషారావు (పట్టణ ప్రధాన కార్యదర్శి),ముదునూరి రామకృష్ణ రాజు (సీనియర్ నాయకులు, మాజీ మండల ఉపాధ్యక్షులు)ఉషా ఫ్యాన్సీ నాగేశ్వరరావు, బ్రహ్మం, కామేశ్వరరావు (సీనియర్ నాయకులు,ఉప్పాడ పెద్దిరెడ్డి (మండల ప్రెసిడెంట్),నూతంగి మహేష్ (మండల ఐటీడీపీ అధ్యక్షులు),పోలా రామకృష్ణ (మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు)మరియు సీనియర్ నాయకులు కలపాల దుర్గారావు, బుల్లెట్ శివ, కాగితాల గోపి, తెలుగు యువత నాయకులు బోనగిరి అనుదీప్, తొంట దుర్గాప్రసాద్, జాను, జుత్తిగ రాంబాబు తదితర ముఖ్య కార్యకర్తలు ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# శీలం లిసాయి వినయ్ జన్మదిన వేడుకలు

## - ఘనంగా శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ నాయకులు

టీ. నర్సాపురం:ఏప్రిల్ 24 (ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా టీ. నర్సాపురం మండలం మల్లుకుంట సొసైటీ చైర్మన్ శీలం సాయి వినయ్ పుట్టినరోజు వేడుకలు ఆయన నివాసంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు శీలం వెంకటేశ్వరరావు కుమారుడైన సాయి వినయ్‌ను పలువురు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు స్వయంగా కలిసి శుభాకాంక్షలు అందజేశారు. పుట్టినరోజు వేడుకల్లో భాగంగా సాయి వినయ్‌కు శాలువాలు కప్పి, బొకేలు అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో: కాల్నేడి రాంబాబు (ఏపీగుంట గ్రామ పంచాయతీ సీనియర్ నాయకులు) అలాగే కాల్నేడి వెంకటరత్నం (సీనియర్ నాయకులు) మరియు కాల్నేడి శ్రీనివాస్ (వాసు) (టీ. నర్సాపురం మండల తెలుగు యువత అధ్యక్షులు),సాధనాల బుసిబాబు (ఏపీగుంట గ్రామ పంచాయతీ టీడీపీ అధ్యక్షులు) అంతేకాకుండా పార్టీ నాయకులు లవంకుల శ్రీరంగవరప్రసాద్, సంక్రాంతి సతీష్, రమేష్ వర్మ, సాధనాల జగదీష్, బచ్చుల వెంకటేశ్వరరావుతో పాటు పలువురు టీడీపీ కార్యకర్తలు మరియు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సాయి వినయ్ మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించి, ప్రజా సేవలో ముందుండాలని ఆకాంక్షించారు. నివాసం వద్ద కోలాహలమైన వాతావరణం నెలకొంది.



# కేదార్‌నాథ్‌కు భారీగా తరలివస్తున్న భక్తులు

డెహ్రాడూన్,ఏప్రిల్24 (ప్రజా వీక్షణం)

చార్‌ధామ్ యాత్రలో భాగంగా కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలు తెరుచుకున్నాయి. గఢ్వాల్ హిమాలయాల పర్వత శ్రేణిలోని ఈ ఆలయానికి తొలి రోజే భక్తులు పోటెత్తారు. వేలాదిగా భక్తులు తరలి రావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు జనసంద్రంగా మారాయి. ఒకానొక దశలో భక్తులను కట్టడి చేయడం ఆలయ సిబ్బందికి కష్టతరంగా మారింది. మరో వైపు స్వామి వారి దర్శనం కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లు భక్తులతో నిండిపోయాయి. ఈ సందర్భంగా భక్తులు నిబంధనలు అతిక్రమిస్తూ.. ఒక క్యూ లైన్ నుంచి మరో క్యూ లైన్‌లోకి చొరబడుతున్నారు. దాంతో వారి మధ్య ఘర్షణ, వాగ్వివాదం చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీనిపై నెటిజన్లు తమదైన శైలిలో స్పందిస్తున్నారు.

ప్రజావీక్షణం
దినపత్రిక

# పురుగు మందుల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గొర్రిపాటి శ్రీనివాసరావు

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం పురుగుమందుల ఉద్యోగుల సంక్షేమ సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని స్థానిక వీకర్స్ కాలనీ లోని ఇఫ్టూ భవనంలో యిర్రంకి రమేష్ అధ్యక్షతన గురువారం నిర్వహించి, నూతన కమిటీని ఎన్నుకొన్నారు. గౌరవ ఆధ్యక్షుడిగా మామిడి దాన వరప్రసాద్, అధ్యక్షుడిగా గొర్రిపాటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా కొత్తపల్లి రాజు, ప్రధాన కార్యదర్శులుగా దారపు శ్రీను, పుల్లారావు, సహాయ కార్యదర్శులుగా కాజులూరి దుర్గా మల్లేశ్వరరావు, అపాబత్తుల మల్లేశ్వరరావు లు ఎన్నికయ్యారు. సందర్భంగా దాన వరప్రసాద్, శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాల నుంచి యూనియన్ ఏర్పాటుకు సన్నాహాలు చేయగా నేటికి ఉద్యోగులందరీ కలయికతో సంఘం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సంఘం దినదినాభివృద్ధి జరగాలని వారు ఆకాంక్షించారు. వివిధ హోదాల్లో ఉన్న ఉద్యోగులు అందరూ కలిసి యూనియన్ గా ఏర్పడటం గొప్ప శుభ పరిణామం అన్నారు. ఉద్యోగులందరూ ఈ సంఘంలో సభ్యత్వం కింద కొంత రుసుము చెల్లించి దానిని గ్రూప్ ఇన్సూరెన్స్ గా కడితే,సంఘ సభ్యుల కుటుంబాలకు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఈ బీమా వారి కుటుంబానికి బాసటగా ఉంటుందన్నారు.సంఘ సభ్యుల సూచనలు,సలహాల మేరకు సంఘానికి సంబంధించి వివిధ రకాల తీర్మానాలు చేశామన్నారు.త్వరలో పూర్తి ప్రణాళికను సిద్ధం చేసి సంఘ సభ్యులకు, సమాజానికి పలు సేవా కార్యక్రమాలు చేయడానికి శ్రీకారం చుడతామన్నారు. అవి అమలు జరిగే విధంగా చర్యలు చేపడుతామ్మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన పురుగుమందు ఉద్యోగులు అందరూ పాల్గొన్నారు.




# ఎండాకాలంలో జాగ్రత్తలు పాటించాలి

దేవరకద్ర ఏప్రిల్ 24 (ప్రజా విక్షణం)

ఎండాకాలంలో దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు కూడా జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్యాధికారి కృష్ణ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 99 ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమములలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ, మహబూబ్ నగర్ అధ్వర్యములొశుక్రవారం దేవరకద్ర ప్రైమరీ హెల్త్ సెంటర్ లో వయోవృద్ధుల కొరకు ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడినది. జిల్లా సంక్షేమ అధికారి ఎస్. జరీనా బేగం గారు మాట్లాడుతు ఎండాకాలం లో వయోవృద్ధులు, ఆరోగ్యం పట్ల జాగ్రతగా ఉండాలని కోరారు. జిల్లా వైద్యఅధికారి డా. కృష్ణ గారు మలి వయస్సులో వృద్ధులు, సమయానికి తింటు, మందులు వేసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమములో డా. శరత్ చంద్ర, సీనియర్ సిటిజన్ మండల కమిటి సభ్యుడు రాజశేఖర్ రెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు, దాదాపు 23 మంది వయోవృద్ధులు వైద్య సలహాలు అందించారు.







# నూతన దిశగా పంచాయితీరాజ్ వ్యవస్థ

## - ఎక్స్ వేదికగా డిప్యూటి సిఎం పవన్

అమరావతి,ఏప్రిల్24 (ప్రజా వీక్షణం)

ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ వ్యవస్థ నూతన దిశగా ముందుకు వెళ్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా సోషల్ మీడియా ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం స్పందించారు. గ్రామ స్వరాజ్యం దిశగా ఏపీ వేగంగా అడుగులు వేస్తోందని.. స్వయం ప్రతిపత్తితో ముందుకు సాగుతోందన్నారు. గ్రామ సభలకు పూర్వవైభవం వచ్చిందని తెలిపారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ, ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఎస్ సమన్వయంతో గ్రామ సభలు, పల్లె పండుగ 1.0 / 2.0 విజయవంతం అయ్యాయని అన్నారు. స్వచ్ఛ రథాలు, ఎస్‌ఎల్‌ఆర్‌ఎమ్(÷ూఒఖీఓ) కార్యక్రమాలు, మ్యాజిక్ డ్రైన్స్ వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయన్నారు. ఈ గ్రామ స్వరాజ్యం యాత్రలో భాగస్వాములైన ప్రజలకు, సర్పంచ్‌లకు, వార్డ్ సభ్యులకు, పంచాయతీరాజ్ అధికార యంత్రాంగానికి జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలియజేశారు.

# మల్లుకుంట సొసైటీ చైర్మన్ శీలం సాయి వినయ్ పుట్టినరోజు వేడుకలు

## - డాక్టర్ కల్పన మరియు చిలక ఏసుబాబు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు





టీ. నర్సాపురం:ఏప్రిల్ 24 (ప్రజా వీక్షణం)

ఏలూరు జిల్లా మల్లుకుంట సొసైటీ చైర్మన్ శీలం సాయి వినయ్ పుట్టినరోజు వేడుకలు టీ. నర్సాపురం మండలంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కల్పన రోగులకు పండ్లను పంపిణీ చేశారు. శీలం సాయి వినయ్ పుట్టినరోజు సందర్భంగా ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేస్తూ, ఆయనకు హృదయపూర్వక పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పోలవరం నియోజకవర్గ టీ.ఎన్.ఎస్.ఎఫ్ అధ్యక్షులు చిలక ఏసుబాబు ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు. సాయి వినయ్ పై ఉన్న అభిమానంతో ఏసుబాబు నేతృత్వంలో యువత రక్తదానం చేశారు. యువ తను సేవా మార్గంలో నడిపిస్తున్న ఏసుబాబు చొరవను డాక్టర్ కల్పన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో శీలం సాయి వినయ్ మరియు చిలక ఏసుబాబు అనుచరులు, ఇతర ప్రముఖులు బచ్చల వెంకటేశ్వరరావు,పర్సా నాగ శ్రీనివాస్,కూరసం రామ చంద్రరావు,శీల యువసేన ప్రతినిధులు,చిలక ఏసుబాబు పర్యవేక్షణలో జరిగిన ఈ వినూత్న సేవా కార్యక్రమాలు మరియు శీలం సాయి వినయ్ జన్మదిన వేడుకలు స్థానికంగా అందరి దృష్టిని ఆకర్షించాయి.

# మోస్ట్ ఇన్‌ఫ్లుయెన్షియల్ ప్రొఫెసర్ అవార్డ్ అందుకున్న ఏపీ నిట్ ఆచార్యులు డాక్టర్ రాజేశ్వర రెడ్డి

## - ఆచార్యులు రాజేశ్వర రెడ్డిని అభినందించిన నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు, రిజిస్ట్రార్ డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా వీక్షణం)

తాడేపల్లిగూడెం...నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లోని బయో టెక్నాలజీ ఇంజినీరింగ్ విభాగాధిపతిగా పనిచేస్తున్న ఆచార్యులు డాక్టర్ రాజేశ్వర రెడ్డి ఏర్వ మోస్ట్ ఇన్‌ఫ్లుయెన్షియల్ ప్రొఫెసర్ (అత్యంత ప్రభావవంతమైన ఆచార్యులు) అవార్డును అందుకున్నారు. వరల్డ్ ఎడ్యుకేషన్ కాంగ్రెస్ నిర్వాహకులు ఏటా వివిధ రంగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి అవార్డులను ప్రదానం చేయటం ఆనవాయితీగా వస్తోంది. దీనిలోభాగంగా ఆచార్యులు డాక్టర్ రాజేశ్వర రెడ్డి విద్యారంగంలో చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ లీడర్ షిప్ 2026 అవార్డుల్లో భాగంగా మోస్ట్ ఇన్‌ఫ్లుయెన్షియల్ ప్రొఫెసర్ అవార్డుకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సీనియర్ నిపుణులతోకూడిన జ్యూరీ (నిర్ణాయక మండలి) సభ్యులు ఎంపికచేశారు. విశాఖపట్నంలోని జింజర్ హోటల్లో ఈ నెల 23న నిర్వహించిన సమావేశంలో వరల్డ్ ఎడ్యుకేషన్ కాంగ్రెస్ జ్యూరీ సభ్యులు ఆంధ్రప్రదేశ్ లీడర్ షిప్ 2026 అవార్డులో భాగంగా మోస్ట్ ఇన్‌ఫ్లుయెన్షియల్ ప్రొఫెసర్ పురస్కారాన్ని ఆచార్యులు రాజేశ్వర రెడ్డికి ప్రధానం చేశారు. విద్యా పరమైన విజయాలు, ప్లేస్మెంట్స్, నాయకత్వ లక్షణాలు, అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, విద్యార్థులపై ప్రభావం, భవిష్యత్తు దృక్పథం వంటి అంశాలను జ్యూరీ సభ్యులు ప్రామాణికంగా తీసుకుని ఈ అవార్డును అందజేశారు. అవార్డుగ్రహీత, ఆచార్యులు రాజేశ్వర రెడ్డిని ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్, ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు, రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్లు డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, డాక్టర్ వి.సందీప్, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ వీరేష్ కుమార్, డాక్టర్ హిమబిందు, పలువురు విభాగాధిపతులు, ఆచార్యులు ప్రత్యకంగా అభినందించారు. తమ సంస్థకు చెందిన ఆచార్యులు రాజేశ్వర రెడ్డి ప్రతిష్టాత్మకమైన మోస్ట్ ఇన్‌ఫ్లుయెన్షియల్ ప్రొఫెసర్ అవార్డును అందుకోవటం తమకెంతో గర్వకారణంగా ఉందని వివరించారు.

ఆచార్యులు రాజేశ్వర రెడ్డి సాధించిన అవార్డులిలా...

2018లో ఏపీ అకాడమీ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో యువ శాస్త్రవేత్త పురస్కారం, 2019లో ఏపీ అకాడమీ సైన్స్ ఆధ్వర్యంలో సహా సభ్యత్వం గౌరవం అవార్డ్, 2022లో ఐఎన్ఎస్ఓ ఇంటర్నేషనల్ రీసెర్చ్ అవార్డ్స్ లో భాగంగా ఉత్తమ అధ్యాపక పురస్కారాన్ని చెన్నైలో అందుకున్నారు. 2023లో మలేషియాలోని కౌలాలంపూర్ లో జరిగిన ఔషధ శాస్త్రాలు మరియు అన్వయ శాస్త్రాల అంతర్జాతీయ సదస్సులో ఉత్తమ పరిశోధనా పత్ర పురస్కారం, 2023లో ద ఇంటర్నేషనల్ మల్టీ ముల్టిడిస్సిపిలినరీ రీసెర్చ్ ఫౌండేషన్ వారు మలేషియాలోనే కౌలాలంపూర్ నగరంలో నిర్వహించిన ఔషధ శాస్త్రాలు మరియు అన్వయ శాస్త్రాల అంతర్జాతీయ సదస్సులో ఇండో మలయా కారోలి ఎరేకీ ఉత్తమ శాస్త్రవేత్త పురస్కారాన్ని, 2025లో తాడేపల్లిగూడెం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువ ఇంజనీర్ పురస్కారాన్ని ఆచార్యులు రాజేశ్వర రెడ్డి అందుకోవటం విశేషం.




# పన్నులు వసూళ్లలో అగ్రస్థానంలో నిలిచిన తాడేపల్లిగూడెం మండలం

## - ఉత్తమ డిప్యూటీ ఎంపీడీవో అవార్డును కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న ముప్పిడి వెంకటేష్




తాడేపల్లిగూడెం ప్రతినిధి ఏప్రిల్ 24 (ప్రజా వీక్షణం)

పన్నులు వసూలులో తాడేపల్లిగూడెం మండలం జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఇందుకు కృషి చేసిన డిప్యూటీ ఎంపీడీవో ముప్పిడి వెంకటేష్ కు పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఉత్తమ డిప్యూటీ ఎంపీడీవో అవార్డునిచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు పురోగతిలో పయనించాలంటే పన్నులే ఆధారమని తెలిపారు. పల్లెలు అభివృద్ధి సాధిస్తే దేశం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని తెలిపారు. పన్నులు వసూలుకు కృషిచేసిన వెంకటేష్ సేవలను కొనియాడారు. ఉత్తమ డిప్యూటీ ఎంపీడీవో అవార్డును అందుకున్న ముప్పిడి వెంకటేష్ ను డిపిఓ దోసిరెడ్డి, పలువురు మండల స్థాయి అధికారులు, కార్యాదర్శులు, నాయకులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

